# విదేశీ భావాలను పారద్రోలి, స్వదేశీ జీవనానికి పట్టం కడుదాం!

★ హిందుస్తాన్ లీవర్ కంపెనీ (బ్రిటన్) 24 లక్షల పెట్టుబడితో భారత్‌లో ప్రవేశించి ప్రతి సం॥ 2000 కోట్ల రూపాయల లాభాలు తన దేశానికి తరలిస్తుంది. కోల్గేట్, పామలివ్ 1.5 కోట్లు తెచ్చి ప్రతి సం॥ 200 కోట్లు అమెరికాకు పంపిస్తుంది. బాటా కంపెనీ (చెక్ స్లోవేకియా) 70 లక్షలతో పని ప్రారంభించి 30 కోట్లు తీసికొనిపోతుంది. పెప్సీ కంపెనీ 40 లక్షలతో శీతల పానీయాల రంగంలో ప్రవేశించి 600 కోట్లు గడిస్తున్నది. కోకోకోలా 70 కోట్లు ఖర్చుపెట్టి 600 కోట్ల రూపాయలు అమెరికాకు తరలిస్తుంది.

★ ప్రపంచ వ్యాపారంలో భారత్ వాటా 2009 నాటికి 0.8 శాతం మాత్రమే (1830) లో మన వాటా 33 శాతం ఉండేది బ్రిటన్ 9 శాతం, అమెరికా 2 శాతం ఉండేది.) విదేశీ అప్పు 11 లక్షల కోట్ల రూపాయలు, స్వదేశీ అప్పు 18 లక్షల కోట్ల రూపాయలతో భారత్ ఈ రోజు ఇక్కట్లలో ఉంది. (1947 లో మనం ఏ దేశానికి ఋణపడి లేము) భారత్, విదేశీ దిగుమతులపై ఆధారపడి ఉన్నది. ఫలితంగా లక్షల కోట్ల రూపాయలతో విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోతున్నాం.

★ విదేశీ కంపెనీలు తయారు చేసే ఈ శీతల పానీయాలలో (కోకోకోలా, పెప్సీ) విషపూరిత పదార్థాలు ఉంటున్నాయి. ★ కార్బన్‌డై ఆక్సైడ్ ★ మిథేల్ ★ బెంజిన్ ★ కెఫిన్ ★ సోడియం ★ బెంజాయిట్ ★ పోటాషియం సార్బేట్ ★ పాస్ఫారిక్ ఆమ్లము (ఎముకలు మరియు పళ్ళ మీద ఎనామిల్‌ను నష్టపరుస్తుంది.) లెడ్ ఆసిడ్ (కిడ్నీ మరియు కణాలను నష్టపరుస్తుంది.)
కొన్ని కారణాల వల్ల ఫ్రాన్స్, బెల్జియమ్ దేశాలలో వీటిపై నిషేదం విధించారు. ఈ సీసాలపై ఎక్స్‌పైరీ తేదీ అలాగే ఏయే పదార్థాలు కలిసి ఉన్నాయో వ్రాసి వుంచరు. ప్రతి ఒక బాటిల్ తయారీ ఖర్చు 60-70 పైసలు మాత్రమే అయితే దానికి 6-7 రూపాయలు చెల్లించి అమెరికాకు పంపుతున్నాము.

★ అమెరికా లోని ప్రజల ఆరోగ్యం కోసం కోల్గేట్ టూత్‌పేస్ట్ రేపర్ మీద వార్నింగ్ ఇలా వ్రాసి ఉంటుంది. "హెచ్చరిక 6 సం॥లు ఆపై తక్కువ వయస్సు కలిగిన పిల్లలకు దూరంగా పేస్ట్ ఉంచాలి. ఆకస్మికంగా పేస్టును మ్రింగితే వెంటనే డాక్టరును గానీ విష నియంత్రణ కేంద్రాన్ని గానీ సంప్రదించాలి" ఈ టూత్‌పేస్ట్‌లో సీసం, నిక్కల్, ఆర్సెనిక్ వంటి కేన్సర్ కు గురిచేసే రసాయనాలు కలుపుతారు. పేస్టును చనిపోయిన జంతువులు యొక్క ఎముకల పొడితో తయారు చేస్తారు.

★ ప్రయోజనం లేని ఈ వస్తువులను అమ్మడానికి వినియోగదారుల బలహీనతలు ఆసరా చేసుకొని సినిమానటులు, ఆటగాళ్ళు, అందాల యువతులతో స్పాన్సర్ చేయిస్తున్నారు. హిందుస్తాన్ లీవర్ అడ్వర్టైజ్‌మెంట్ కోసం 2000 కోట్లు, కోల్గేట్ 500 కోట్లు ప్రతి సం॥ ఖర్చుపెడుతున్నాయి.

★ అమెరికా వంటి 7-8 అగ్రదేశాల ప్రయోజనాల కోసం ఏర్పడిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) వల్ల భారత్ వంటి తృతీయ ప్రపంచ దేశాలకు నష్టం వాటిల్లుతుంది. వ్యవసాయ రంగం నుండి రైతులను తొలగించే ప్రయత్నం జరుగుతుంది. విదేశీ కంపెనీలే స్వయంగా పెద్ద ఎత్తున వ్యవసాయం చేసి లాభాలు సంపాదించే కుటిల యత్నం ప్రారంభమైంది. పర్యావరణాన్ని కల్మషం చేయటం, స్వయంగా అభివృద్ధి సాధించాలని కోరుకునే దేశాలను పరావలంబిత దేశాలుగా తయారుచేయటం, బలహీన వర్గాలను, మధ్య తరగతి వర్గాన్ని అణచివేస్తూ, సంపన్న దేశాలకు మరింత ధనాన్ని సమకూర్చి పెట్టే బహుళజాతి కంపెనీల ఆశయాలకు అనుగుణంగా డబ్ల్యు.టి.ఓ పనిచేస్తుంది.

★ అగ్రరాజ్యాలు మన రైతులకిచ్చే సబ్సిడీలను తొలగించేందుకు వత్తిడి తెస్తున్నవి. చైనా మన సరిహద్దుల ఆక్రమణతో పాటు మన మార్కెట్లను తమ వస్తువులతో నింపి కొల్లగొడుతున్నది.అమెరికన్ మోన్‌శాంటో కంపనీ సాంప్రదాయక ఆహార పదార్థాల విత్తనాలను లేకుండా చేసి విషపూరిత బిటి విత్తనాలను మార్కెట్లో ప్రవేశపెడుతున్నది.

★ గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ విధానాల వల్ల డబ్బు, అగ్రదేశాల అండ వున్న విదేశీ కంపెనీలకు మరియు వనరులు లేని చిన్న కంపెనీలకు మధ్య పోటీ పెరిగింది. ఫలితంగా భారతలో 2009 నాటికే 3 లక్షల 6 వేల స్వదేశీ కంపెనీలు మూతబడ్డాయి. కేవలం ఒక సంవత్సరంలోనే 84, 684 యూనిట్లు మూతబడ్డాయి. దేశంలో కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు, ఈస్టిండియా కంపెనీ వ్యాపారం పేరుతో భారత్‌లో పరిపాలన చేసిన సంఘటనలు మన స్మృతులనుండి చెరిగిపోకముందే మళ్ళీ విదేశీ బహుళజాతి కంపెనీల డబ్ల్యు.టి.ఓ., ఐ.యమ్.యఫ్, వరల్డ్ బ్యాంకు సహాయంతో అమెరికా దేశపు అండతో భారత ఆర్థిక, రాజకీయ , సామాజిక రంగాలను గుప్పిట్లో వుంచుకోవడం ప్రారంభమైంది.

★ ప్రపంచంలోనే గొప్పదైన మన కుటుంబవ్యవస్థ ఆర్థికంగా, సామాజికంగా చాలా బలమైంది. పరస్పర బాధ్యతాయుత జీవనం, పొదుపు మరియు సంస్కారయుతమైన కుటుంబం పై విచ్చలవిడిగా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, సినిమాల ద్వారా, పత్రికల ద్వారా, ప్రచారమౌతున్న పాశ్చాత్య సంస్కృతి నీలినీడలు సోకుతున్నవి. దుబారా పెరుగుతున్నది. డబ్బుపై ఆశ పెరిగి అవినీతికి దారితీస్తుంది. మాతృభాష పై మమకారం తగ్గి ఆంగ్ల వ్యామోహానికి దాసులవుతున్నారు. కుటుంబ సభ్యుల మధ్య మనస్పర్థలు, సమాజంలో అనైతిక పద్ధతులు పెరిగిపోతున్నాయి. ఈ పాశ్చాత్య సంస్కృతికి భిన్నంగా మన కుటుంబ జీవన విలువల్ని పరిరక్షించుకోవాలి.

★ మన భారత్ 7 లక్షల గ్రామాలతో 70% వ్యవసాయం పై ఆధారపడి వున్న దేశం. కాబట్టి గ్రామాధారిత అభివృద్ధి పథకాల రచన, వ్యవసాయం-రైతుల సంక్షేమం గురించి ఆలోచించే యోచనలు ప్రారంభించాలి. గ్రామీణ వృత్తులు, సంప్రదాయక పరిశ్రమల్ని పెంచి పోషించినందువల్ల ఉద్యోగాలు పెరుగుతాయి.

★ శాస్త్రీయ పద్ధతుల ద్వారా పరిశోధించిన తదుపరి పశువుల, ఆవు పేడ, మూత్రం వ్యవసాయానికి ఎంతో ప్రయోజనకారి అని ఋజువైంది. అందువల్ల రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ, సంప్రదాయాల పద్ధతిలో పొలాలను దున్న భూసారాన్ని పెంచాలి.

**మరో స్వాతంత్ర్య పోరాటం**

1947 లో స్వరాజ్యం పొందిన ఈ దేశంలో, 62 సం॥లు గడిచిన తర్వాత అన్ని రంగాలపై విదేశీయుల ప్రభావం పెరుగుతున్నది. చైనా, జపాన్, అమెరికా, కొరియా, ఫ్రాన్స్, ఇటలీ దేశాల్లో స్వదేశీ పట్ల మక్కువ, లోకలైజేషన్ పేరుతో ఉద్యమాలు కొనసాగుతున్నాయి. ప్రపంచమంతా డబ్ల్యు.టి.ఓ., అమెరికా వంటి అగ్రరాజ్య విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, నిరసన ధ్వనులు పెరుగుతున్నాయి. భారత్‌లో ఈ విదేశీ ప్రభావాన్ని నిర్మూలించే దిశలో పోరాటం ప్రారంభమైంది. ఆర్థిక వేత్తలు రాజకీయ నాయకులు, మేధావులు, మీడియా పారిశ్రామికవేత్తలు, యువతి యువకులు మొదలైన శక్తివంతమయిన వర్గాలన్నీ గ్లోబలైజేషన్‌ను, లిబరలైజేషన్‌ను మార్కెట్ ఎకానమిని తీవ్రంగా దుయ్యబడుతున్నాయి. నేడు అమలవుతున్న విదేశీ విధానాలకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ విదానాలను బలంగా తీర్చిదిద్దటమే ఈ స్వాతంత్ర్య పోరాట లక్ష్యం.

**స్వదేశీ జాగరణ మంచ్,** ప్లాట్ నెం. 202, జి బ్లాక్, సాయి కాంప్లెక్స్, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్ - 13. ఫోన్ 040-27408224

స్వదేశీ కంపెనీలు మూతపడితే, విదేశీ పెత్తనం మళ్ళీ తప్పదు ! విదేశీ వస్తువుల్ని కొంటూపోతే, మీరు ఉద్యోగాలు కోల్పోక తప్పదు !!

| ప్రోత్సహించవలసినవి (స్వదేశీ) | ఉత్పత్తులు | బహిష్కరించవలసినవి (విదేశీ) |
|---|---|---|
| నిర్మా, నీమ్, మార్గో, సస్త్రిక్, చంద్రికా, మెసూర్ సాండిల్, రాయల్, సంతూర్, మెడిమిక్స్, గోద్రెజ్, విప్రో, ఇతర కుటీర ఖాదీ గ్రామోద్యోగ ఉత్పత్తులు, నీమ, కామధేను, కూల్ లైమ్, హిమామ్, సింథాల్, సంత్ ఆసారామ్ మరియు సంత్ రామ్‌దేవ్‌బాబాఆశ్రమ ఉత్పత్తులు | స్నానం సబ్బులు | హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తులు (లక్స్, లిరిల్, పియర్స్, లైఫ్‌బాయ్ వగైరా) పాండ్స్, పామోలిన్, జాన్సన్ అండ్ జాన్సన్, క్లియర్‌సిల్, డెట్టాల్, వికో, టామ్కో, హెచ్‌ఎల్‌ఎల్(హమామ్, జాస్మిన్, మోతి, జయ్, ఓ.కె.) - ప్రొక్టర్ అండ్ గేంబుల్, మార్వెల్, విజిల్, గోల్డ్ మిస్ట్, డెనిమ్, ఆల్‌క్లియర్, ఫెయిర్‌&లవ్లీ, డోవ్. |
| సస్త్రిక్, నిర్మా, ఈటా, XXX, సూపర్‌చెక్, సాసా, పెనా, ఉజాలా తదితర లఘు కుటీర ఉత్పత్తులు డిటర్జెంట్ పౌడర్ విమల్, హిపోలిన్, అమర్, నిర్మా, టీ సిరీస్, ఉజాలా, అవతార్, మాక్సిన్, ఘర్. | బట్టల సబ్బులు డిటర్జెంట్లు | హిందుస్తాన్ లీవర్ (సన్‌లైట్, రిన్, వీల్, ఏరియల్, చెక్, పి అండ్ జి, ఓకే, సర్ఫ్‌ఎక్సెల్.) బ్రిటన్ (బ్రిటన్ కంపెనీ) హెంకో (జర్మన్ కంపెనీ), టైడ్, రాబిన్ బ్లూ |
| గ్లోబ్, బబూల్, ప్రామిస్, ప్రూడెంట్, ఫోర్హాన్స్, మిస్వాక్, అంకర్, నీమ్, వికో, హిమాలయ | టూత్‌పేస్టులు | కోల్గేట్, సిబాకా, క్లోజప్, పెప్సోడెంట్, ఎయిమ్, బినాకా, ఆక్వా ఫ్రెష్, ఆమ్‌వే, క్వాంటమ్, ఫోర్‌హాన్స్. |
| వీకో వజ్రదంతి, డాబర్, లాల్‌దంత్‌మంజన్, ఆజాద్, క్లాసిక్, ఫారూకీ, కామధేను, బజాజ్, వికో. | టూత్ పౌడర్లు, బ్రష్‌లు | పేస్టెంట్, సిగ్నల్, విజ్‌డమ్, హిందుస్తాన్‌లీవర్ కంపెనీ ఉత్పత్తులు, బినాకా |
| ఇమామీ, బోరోప్లస్, సూపర్ మాక్స్, టోపాజ్, అశోకా, లేజర్, సిల్వర్ ప్రిన్స్, గోద్రెజ్, కాస్మోప్లస్, ఓరియంట్, గాలెంట్, ప్రీమియం, బాల్‌సారా. | షేవింగ్ క్రీములు, బ్లేళ్లు | పామోలిన్, ఓల్డ్-స్పైస్, నివియా, పాండ్స్ జిల్, ఇరాస్మిక్, గిలెట్, విల్‌మన్, విల్టేజ్, సెవెన్-ఓ-క్లాక్, డెనిమ్, |
| సంతూర్, ఇమామీ, ఆఫ్గాన్, బోరోప్లస్, నీమ్, తులసి, ఆర్నికా, వికోటర్మరిక్, హెయిర్‌కేర్, అశోకా, ఈటా, డాబర్, పారాచూట్, , బజాజ్, కామధేను, ఫ్లోయర్, మైసోడర్మ్, సింథాల్, చిక్, వాటికా, మీరా, రాగ, ఫెయిర్‌వెర్, అశ్విని హోమియో, హిమానీ నవరత్న | సౌందర్య సాధనాలు, కొబ్బరినూనెలు, షాంపూలు | చార్మ్, జాన్సన్, నివియా, ఓల్డ్-స్పైస్, పాండ్స్ జిల్, ఇరాస్మిక్, జిల్, ఇరాస్మిక్, గిలెట్, విల్‌మన్, విల్లేజ్, సెవెన్-ఓ-క్లాక్, డెనిమ్, క్లినిక్‌ప్లస్, పామోలిన్, సన్‌సిల్క్, లక్స్, ప్యాంటీన్, హెడ్ & షోల్డర్స్ ఫెయిర్‌&లవ్లీ |
| లిబర్టి, లఖాని, లిడ్‌కాప్, కరోనా, కి.వి. (లేదా) బిల్లి ఛాకీ, యాక్షన్, మెట్రో, కాదిస్. | చెప్పులు, బూట్లు / పాలిష్‌లు | బాటా, ప్యూమాసవర్, ఫనిక్స్, చెర్రీ, పారగాన్, లోటస్ బవా, లీచూపర్, వుడ్‌లాండ్, రిబాక్, నైక్. |
| పార్లె, బేకిమెన్, కాలీమార్, న్యూట్రీన్ చాక్‌లెట్స్, రోజ్, మెరినో, రియల్, మారికో, అశోక, డ్యూక్స్, అమూల్ | బిస్కెట్లు, చాక్లెట్లు | బ్రిటానియా, నెస్లే, క్యాడ్‌బరీ, న్యూట్రీన్ బిస్కట్లు, సారాలీ కంపెనీ, బూస్ట్, బోర్నవిటా, హార్లిక్స్, కాంప్లాన్ |
| అమూల్, ఇందానా, న్యూట్రిన్, మదర్‌డైరీ, హెరిటేజ్, జర్సీ, ప్రియ, విజయ, మిల్క్‌మేకర్, సాగర్ | పాల ఉత్పత్తులు | బోర్నవిటా, హార్లిక్స్, బూస్ట్, కాంప్లాన్, మాల్టోవా, నెస్లే, లాక్టోజిన్, సెరిలాక్, ఎవ్రీడే, ఫారెక్స్ |
| గిర్నార్, హసముఖ్ రాయ్, టాటాటీ, అస్సామ్ టీ, బెంగాల్‌టీ, జెమిని, ఎమ్ ఆర్ కాఫీ, ఇండియా కాఫీ, చక్రగోల్డ్, కాఫీడే, లోటస్, సొసైటీ, నీలగిరి టీ, బ్రహ్మపుత్ర టీ | టీ / కాఫీలు | బ్రూక్‌బాండ్ (తాజ్‌మహల్, రెడ్‌లేబుల్, డైమండ్) లిప్టన్ (నెస్‌కేఫ్, బ్రూ, నెస్లేగోల్డ్), టైగర్, గ్రీన్‌లేబుల్, చీర్స్, గుడ్రిక్, సన్‌రైజ్. |
| డూక్స్, ఫ్రూటీ, రస్నా, డాబర్, హల్దిరామ్, మదర్‌డైరీ, బిస్‌లేరీ, బెల్లీ, నిమ్మకాయ రసం, కొబ్బరిబోండం, రియల్, స్థానియ ఉత్పత్తులు | శీతల పానీయాలు మినరల్‌వాటర్ | లెహర్, పెప్సీ, సెవెన్ అప్, టీ, కోక్, మెక్డోవెల్, కోకోకోలా, థమ్సప్, మజా, కిన్‌లే, ఆక్వాఫీనా, స్ప్రైట్, లిమ్కా, మిరిండా, స్లైస్, (కూల్‌డ్రింక్స్‌లో విష రసాయనాలు కలుస్తాయి.) |
| వాడీలాల్, గోకుల్, న్యూస్, అమూల్, జర్సీ, విజయ, హెరిటేజ్, కుల్ఫీ | ఐస్‌క్రీములు | క్యాడ్‌బరీ, డోలప్స్, నైస్, క్వాలిటీ, వాల్స్, బస్కిన్, రాబిన్స్. |
| ధారా, హనుమాన్, అమృత, రుచి, గోల్డ్‌డ్రాప్, ఘర్, నోవా, స్వామి, కేడియా, శీతల్‌డ్రాప్, సఫోలా, ప్రియ, ఆశీర్వాద్, విజయ, సూర్య | వనస్పతులు / వంటసామాగ్రి | బ్రిటానియా, అన్నపూర్ణ ఉప్పు, అన్నపూర్ణ గోధుమపిండి, సన్‌ఫ్లవర్, సన్‌డ్రాప్. |
| జయహింద్, షేర్, మోల్, జైకిసాన్, జైజవాన్, జోకర్ వగైరా దేశీవాలీ ఉత్పత్తులు | అగ్గిపెట్టెలు | టిక్కా, హోమ్‌లైట్, విమ్‌కో |
| విల్సన్, కేమ్లిన్, పారాస్, లగ్జరీ, రోటోమాక్, హేమా, మోంటెక్స్, రెనాల్డ్స్, సెలో, నటరాజ్. | వ్రాత పరికరాలు | పార్కర్, పైలెట్ వగైరా |
| టీ సిరీస్, ఇ.సి. వీడియోకాన్, ఒనిడా, వెలకో, బి.పి.యల్, బి.యస్.ఎన్.ఎల్. ఎయిర్‌టెల్, ఐడియా, రిలయన్స్, టాటా, ఎయిర్‌సెల్, బి.పి.ఎల్. ఇ.సి., నెల్కో, వెస్టన్, మర్ఫీ, బజాజ్, పోలార్, ఉషా, యాంకర్, బెంగాల్ ల్యాంప్స్, మైసూర్ సీమా, నోవినో సెల్స్, కెల్వాన్, మెట్రాన్, సూర్య, శక్తి, విప్రో, వోల్టాస్, గోద్రెజ్, హెచ్.ఎమ్.టి., అజంతా, హాకిన్స్, టైటాన్, ప్రెస్టేజ్ | ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్ | వెస్టన్, ఫిలిప్స్, సోనీ, శ్యామ్‌సంగ్, దేవూ, సాన్‌సూయ్, అకాయ్, హోండా ఫోన్ జిఇసి, ఫ్రీజ్, ఫిలిప్స్, సోనీ, నేషనల్, బిపియల్, టి.డి.కె., ఎవరెడి బ్యాటరీలు, టార్చీలు ఎల్.జి., హిటాచి. |
| సబీనా, సహేలి, నిప్, హిట్, నీమబర్తన్, నిర్మక్లీన్. | క్లీనింగ్ పౌడర్లు / బార్లు | విమ్, క్లియర్ |
| ఇండికా, టాటా, మహీంద్రా, బజాజ్, సూర్య, టి.వి.యస్. | ఆటోమొబైల్స్ | హ్యూండాయ్, సుజుకి, మారుతి, యమహా, |

ఆకలి నుండి విముక్తి కోసం, అందరికీ ఉపాధి కోసం స్వదేశీని ప్రోత్సహించండి